This Question Paper contains 4 printed pages.

**01T/02T-(A)**

# TELUGU

**(First Language)**

Parts A and B

**Time : 3 Hours** **Maximum Marks : 80**

***Instructions :***

1. ***Part 'A'*** లో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు విడిగా జవాబు పత్రంలో రాయండి.
2. ***Part 'B'*** లో ఇచ్చిన అన్ని ప్రశ్నల సమాధానాలను ప్రశ్నాపత్రములోనే రాసి ***Part 'A'*** జవాబు పత్రముతో జతచేయవలెను.

---

## Part - A

***Time : 2 Hours, 30 Minutes*** ***Marks : 60***

**I. అవగాహన – ప్రతిస్పందన : 20 మార్కులు**

అ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి. **5 × 1 = 5**

మరునాడు ప్రాతఃకాలంలో జనకుడు విశ్వామిత్ర రామలక్ష్మణులను ఆహ్వానించాడు. కర్తవ్యోపదేశం చేయువలసిందిగా విశ్వామిత్రుణ్ణి ప్రార్థించాడు! అప్పుడు ప్రత్యుత్తరమిస్తూ విశ్వామిత్రుడు "వీరు దశరథమహారాజు కుమారులు. జగత్ప్రసిద్ధులైన వీరులు. మీ దగ్గర ఉన్న ధనస్సును చూడాలను కుంటున్నారు. దాన్ని చూపించండి. శుభం జరుగుతుంది. వాళ్ళ ముచ్చటా తీరుతుందన్నాడు." అప్పుడు జనకుడు తన దగ్గరున్న 'శివధనుస్సు' చరిత్రను వివరించాడు.

యాగం కోసం భూమిని దున్నుతుండగా ఒక పాప దొరికిందని, నాగటి చాలున దొరికి నందువల్ల ఆమెకు "సీత" అనే పేరు వచ్చిందని చెపుతూ ఆమెను గొప్ప పరాక్రమువంతుడికివ్వాలన్న తన అభిమతాన్ని వెలిపుచ్చాడు. శివధనుస్సును ఎక్కుపెట్టగలవాడే సీతకు తగిన భర్త అన్నాడు. గతంలో ఎందరో రాజులు వచ్చి శివధనుస్సు ఎక్కుపెట్టడానికి విఫలయత్నం చేశారని, ఎక్కుపెట్టడం మాట ఎలా ఉన్నా కనీసం కదిలించలేక పోయారన్నాడు. ఇదంతా విని శివధనుస్సును తెప్పించమన్నాడు విశ్వామిత్రుడు. సరేనన్నాడు జనకుడు, బలిష్ఠులు, దీర్ఘకాయులైన ఐదు వేల మంది అతికష్టం మీద శివధనుస్సుతో కూడిన పేటికను తీసుకువచ్చారు.



https://www.telanganaboard.com

ప్రశ్నలు :

1. 'సీత' అని పేరెందుకు పెట్టారు?
2. దశరథుని పుత్రులు ఎటువంటివారు?
3. సీత వివాహ విషయంలో జనకునికి ఉన్న ఆలోచన ఏమిటి?
4. విశ్వామిత్రుడు, జనకమహారాజుకు చేసిన కర్తవ్యోపదేశం ఏమిటి?
5. పై పేరాకు శీర్షికను నిర్ణయించండి.

ఆ) కింది పద్యాల్లో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. 1 × 5 = 5

6. కారే రాజులు? .............. యిక్కాలమున్ భార్గవా!

లేదా

వేదపురాణశాస్త్ర ................. ఘల్లుఘల్లనన్

ఇ) కింది గద్యాన్ని చదువండి. ప్రశ్నలకు జవాబు రాయండి. 5 × 2 = 10

ఆమోదినీదేవి, సురేంద్రనాథ్ బోస్ దంపతులకు 1894 లో సత్యేంద్రనాథ్‌బోస్ జన్మించాడు. భౌతికశాస్త్ర బృహస్పతి సత్యేంద్రనాథ్‌బోస్. ''ప్లాంక్స్ లా అండ్ క్వాంటమ్ హైపోథిసిస్' అంశం పై తన పరిశోధన పత్రాన్ని రూపొందించాడు. ఆ పరిశోధన పత్రాన్ని ఒక భారతీయ పత్రికకు పంపితే వారు దాన్ని ప్రచురించలేదు. తర్వాత ఎన్నో విదేశీ పత్రికలకు పంపించాడు. భారతదేశం నుంచి ఒక శాస్త్రవేత్త అంతగొప్ప పరిశోధన చేయలేడని నమ్మక, వారు కూడా దానిని ప్రచురించలేదు. ఐన్‌స్టీన్ మాత్రం ఆ పరిశోధన పత్రాన్ని క్షుణ్ణంగా చదివి భౌతిక శాస్త్రంలో ''అతిముఖ్యమైన ముందడుగు'' అని ప్రశంసించాడు. ఆ పత్రాన్ని జర్మన్ పత్రికలో ప్రచురింపచేశాడు!

ఈ పరిశోధన 'స్థితిశాస్త్రం' అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడింది రేడియేషన్ గురించి ఆయన చేసిన సిద్ధాంతాన్ని 'బోస్ స్టాటిక్స్' అంటారు. 'బోస్ స్టాటిక్స్'కు రాయల్ సొసైటి ఆఫ్ ఫెలోషిప్ లభించింది. 'బోస్ స్టాటిక్' స్వర్ణోత్సవ సభ 1974 లో జరిగింది. ఆ సభలో సత్యేంద్రనాథ్ ప్రసంగిస్తూ ''నా పరిశోధన విశ్వవ్యాప్తంగా.ఆమోదించబడింది. అది అనేక రంగాలకు విస్తరించింది. ఇక నా అవసరం లేదు.'' అని చమత్కారంగా అన్నారు. అలా అన్న మూడురోజులకే అంతిమశ్వాస విడిచారు. అయితే 'థియరీ ఆఫ్ నంబర్స్'లో కొన్ని సమస్యల్ని ఆయన అర్థాంతరంగా విడిచి వెళ్ళిపోయారు. వాటిని పూర్తి చేయడమే శాస్త్రవేత్తలు ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి.



https://www.telanganaboard.com

ప్రశ్నలు :

7. సత్యేంద్రనాథ్ ఏ అంశంపై పరిశోధన చేశాడు?

8. ఐన్‌స్టీన్ సత్యేంద్రనాథ్ పరిశోధన పత్రాన్ని ఏమని ప్రశంసించాడు.

9. బోస్ స్టాటిక్స్‌కు ఏమి లభించింది?

10. విదేశీ పత్రికలు సత్యేంద్రనాథ్ పరిశోధన పత్రాన్ని ప్రచురించక పోవడానికి కారణమేమిటి?

11. శాస్త్రవేత్తలు సత్యేంద్రనాథ్‌కు ఇచ్చే ఘనమైన నివాళి ఏమిటి?

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత : 40 మార్కులు

అ) కింది ప్రశ్నలకు 5 నుండి 6 వాక్యాలలో జవాబులు రాయండి. **4 × 3 = 12**

12. వీర తెలంగాణ పాఠ్యభాగ రచయిత గురించి రాయండి.

13. "ఎంతటి ఎత్తుల కైదిగినా ఉంటుంది పరీక్ష" అన్న కవి మాటలను మీరెలా అర్థం చేసుకున్నారు?

14. నీప్రాంత భాష వింటుంటే నీకు ఎలాంటి అనుభూతి కలుగుతుంది? ఎందుకు?

15. అక్క రచ్చబండను, రాగి చెట్టును ఎందుకు మెచ్చుకుంది?

ఆ) కింది ప్రశ్నలకు 10 నుండి 12 వాక్యాలలో జవాబులు రాయండి. **4 × 7 = 28**

16. శతకమధురిమ పాఠం ఆధారంగా మీరు తెలుసుకున్న విషయాలను రాయండి.

లేదా

నగరంలోని పరిస్థితులను గూర్చి కవి ఏమి తెలిపాడో వివరించండి.

17. భాగ్యరెడ్డి వర్మ అణగారిన వర్గాల్లో ఎలాంటి చైతన్యాన్ని తీసుకువచ్చాడు.

లేదా

"పట్టణం అంటే గోల్కొండ పట్టణమే" అని అనడానికి గల కారణాలు రాయండి.

https://www.telanganaboard.com

18. రామలక్ష్మణ భరతశత్రుఘ్నుల జననం గూర్చి రాయండి.

లేదా

రామసుగ్రీవుల స్నేహానికి దారితీసిన పరిస్థితులను వివరించండి.

ఇ) సృజనాత్మకత

19. నెల్లూరి కేశవస్వామిని ఇంటర్వ్యూ చేస్తున్నట్లుగా ఊహించుకొని అవసరమైన ప్రశ్నావళిని రూపొందించండి.

లేదా

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎలా ఉండాలో చర్చిస్తూ ఇద్దరి మిత్రుల మధ్య జరిగే 'సంభాషణ'ను రాయండి.

https://www.telanganaboard.com
Whatsapp @ 9300930012
Send your old paper & get 10/-
अपने पुराने पेपर्स भेजे और 10 रुपये पायें,
Paytm or Google Pay से